# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ ఫిబ్రవరి 15 శనివారం 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 206

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## రైతులకు కేంద్రం శుభవార్త

19వ విడత కిసాన్ నిధుల విడుదల

24వ తేదీన రైతుల ఖాతాల్లోకి జమ

# అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం



**పదేళ్ల బిఆర్ఎస్, యేడాది కాంగ్రెస్‌తో ఒరిగిందేమీ లేదు**

**డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణకు మేలు**

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలన్న కిషన్ రెడ్డి**

సంగారెడ్డి: తెలంగాణలో అప్పులతో ప్రభుత్వం నడుస్తోందని, అప్పులు లేనిదే కదలలేని స్థితికి చేరిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్ళలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందన్నారు.

తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్ల పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. 'రాష్ట్రంలో మార్పు రాలేదు... మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే.. పరిపాలన మాత్రం అలానే ఉందని అన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రం పీఆర్సీ ప్రకటించినా రాష్టంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. రాబోయే రోజుల్లో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడెరుగు ఉన్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బతీశాయని దుయ్యబట్టారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్, కరీంనగర్ యూరియా ఫ్యాక్టరీ, ఎన్టీపీసీలో విద్యుత్ ఉత్పత్తి అంతా బీజేపీ హయాం లోనే జరిగిందని తెలిపారు. రైతులకు సబ్సిడీతో ఎరువులు అందిస్తున్నది మోడీ ప్రభుత్వమని స్పష్టం చేశారు. ల్గ÷తులకు గిట్టుబాటు ధర కల్పించింది మోడీ అని అన్నారు. 2014లో మోడీ ప్రధాని కాక ముందు 3 వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేస్తే ఇప్పుడు 26 వేల కోట్లతో తెలంగాణ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. 'కేంద్రం ఏం చేసింది అంటూ మాట్లాడుతున్నారు. కేసీఆర్, రేవంత్ కలిసి వస్తే రండి. పదేళ్ళలో మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చూపిస్తాం. గ్రామ పంచాయితీలకు రాష్టం నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హరీష్ రావు, కేటీఆర్ కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా' అంటూ సవాల్ విసిరారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి ప్రధాని మోడీ వస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని మండిపడ్డారు.



# కులసర్వేలో చిన్న తప్పూ జరగలేదు

హైదరాబాద్:తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించామని, అందులో ఒక్క తప్పు కూడా జరగలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఓ వైపు ప్రధాని మోదీ, మరోవైపు మాజీ సీఎం కేసీఆర్‌లు.. కులసర్వేను తప్పుపడుతూ దాన్ని కోల్డ్‌స్టోరేజీలోకి నెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలపై శుక్రవారం గాంధీభవన్‌లో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, పార్టీ జిల్లా, మండల అధ్యక్షులు, బ్లాక్ ప్రెసిడెంట్లకు నిర్వహించిన అవగాహన, ప్రజంటేషన్ కార్యక్రమంలో సీఎం ప్రసంగించారు. తన కోసమో.. సీఎం పదవి కోసమో కుల సర్వే చేయలేదని, రాహుల్‌గాంధీ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టేందుకు ఈ బాధ్యతను పూర్తిచేశామని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను తప్పుపడితే బీసీలే నష్టపోతారన్నారు. తెలంగాణ కులసర్వేలో పాల్గొనని కేసీఆర్‌కు సమాజంలో జీవించే హక్కు లేదని సీఎం వ్యాఖ్యానించారు. సర్వేలో వివరాలివ్వని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుల ఇంటిముందు 'మేలుకొలుపు డప్పు' కొట్టాలని బీసీ సంఘాలకు పిలుపునిచ్చారు. ఆ నాయకులు రెండో విడత సర్వేలోనూ పాల్గొనకుంటే సామాజిక బహిష్కరణ చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో తీర్మానం చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం త్వరలో చట్టం చేయనున్నట్లు ప్రకటించారు.

**సాహసోపేతమైన నిర్ణయాలు**

ఎస్సీ వర్గీకరణ, కులసర్వే నిర్ణయాలు సాహసోపేతమైనవి. కానీ కొన్ని రాజకీయపార్టీలు అపోహలు సృష్టించి తప్పులతడక అంటున్నాయి. ఇలాంటి అబద్ధాలు ప్రచారం చేస్తే ఆ పార్టీలకే నష్టం. ఈ సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారు.

**కేసీఆర్‌వన్నీ కాకి లెక్కలే**

ఇతర రాష్ట్రాల్లో అనుభవాలను పరిగణనలోకి తీసుకుని.. ఎలాంటి పొరపాట్లు జరగకుండా కులసర్వే పూర్తి చేశాం. మైనార్టీల లెక్కలు ఎందుకు తీసుకున్నారని కొందరు ప్రశ్నిస్తున్నారు. నేను చెబుతున్నా.. మైనార్టీల లెక్కలు తీయాల్సిందే. బీసీల్లో ఈ కేటగిరీ కింద వారికి చట్టబద్ధమైన నాలుగు శాతం రిజర్వేషన్లను సుప్రీంకోర్టు ఇచ్చింది. కుల సర్వేలో ముస్లింలతో కలిపి బీసీలు 56.33 శాతంగా లెక్క తేలింది. కానీ కేటీఆర్ అవగాహన లేకుండా ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. ఆనాడు కేసీఆర్ చేసిన సర్వేలో వివరాలన్నీ కాకిలెక్కలే. అవి ఇప్పటికీ ప్రభుత్వం వద్ద ఉన్నాయి. ఎస్సీ ఉపకులాలు 59

**తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించామని, అందులో ఒక్క తప్పు కూడా జరగలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.**

**ప్రధాని మోదీ, కేసీఆర్‌లే తప్పు పడుతున్నారు సర్వే చేసింది నా పదవి కోసం కాదు.. ఇందులో పాల్గొనకుంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌లనుసామాజికంగా బహిష్కరించాలి - మోదీ పుట్టుకతో బీసీ కాదు..ఎస్సీ వర్గీకరణ, కులసర్వేపై ప్రజంటేషన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

ఉంటే, 82 అని అప్పటి సర్వేలో పేర్కొన్నారు. రాష్ట్రంలో 16 లక్షల మంది వివిధ కారణాలతో సర్వేలో పాల్గొనలేకపోయారు. సర్వేలో 96.9 శాతం మంది ప్రజలు వివరాలు ఇచ్చారు. మిగతా వారూ జనజీవన స్రవంతిలోకివచ్చి కులసర్వేలో పాల్గొనాలి.

**మోదీ బీసీ కాదు..**

ప్రధాని మోదీ పుట్టుకతో బీసీ కాదు. లీగల్లీ కన్వర్టెడ్ బీసీ. 2001కి ముందు ఆయనది అగ్రవర్ణమే. మోదీ బీసీ అయితే ఇన్నాళ్లూ కులగణన ఎందుకు చేయలేదు? చిత్తశుద్ధి ఉంటే జాతీయ జనగణనలో బీసీ కులగణనను కూడా చేపట్టాలి. సర్వే ద్వారా అధికారిక లెక్కలు ఉంటే సామాజిక రిజర్వేషన్లు పెంచుకోవచ్చు. సుప్రీంకోర్టు కూడా బీసీ రిజర్వేషన్లు కోటాకు మించి పెంచాలని చెప్పవచ్చు. కానీ సర్వే వివరాలపై ఆరోపణలు చేస్తూ బీసీలకు నష్టం కలిగించాలని చూస్తున్నారు.

ఎస్సీల్లో మాదిగ ఉపకులాలకు 9.75 శాతం, మాల ఉపకులాలకు 5.25 శాతం రిజర్వేషన్ కల్పించాం" అని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు.



2లో

## టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం

ప్రతిష్టాత్మక నైట్‌హుడ్ పురస్కారం ప్రకటించిన బ్రిటిష్



2లో

## బిజెపిలో ఇమడలేక పోతున్నా

సొంత పార్టీతోనే పోరాడాల్సిన ఆగత్యం

అవసరం లేదని చెబితే పార్టీని వీడుతా

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

# సుంకాలపై వెనక్కి తగ్గేది లేదు

**మీ చర్యలకు..మా ప్రతి చర్యలు ఉంటాయి**

**మీరు తగ్గిస్తే..ఆ మేరకు మేమూ తగ్గుతాం**

**ప్రధాని మోడీతో భేటీలో తేల్చేసిన ట్రంప్**

**వాషింగ్టన్:** సుంకాల విషయంలో వెనక్కి తగ్గేది లేదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తేల్చి చెప్పారు. ఇది దేశ హితం కోసం తీసుకున్న నిర్ణయమని అన్నారు. భారత్ ఎంత మిత్ర దేశమైనా.. పరస్పర పన్నుల విషయంలో తగ్గేదేలే అని సున్నితంగా తేల్చి చెప్పారు. ప్రధాని మోదీ అమెరికా పర్యటనలో భాగంగా శ్వేతసౌధంలో ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఇరువురు నేతలు సంయుక్త విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా రెసిప్రోకల్ టారిఫ్‌ల గురించి వచ్చిన ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ.. భారత్ సహా ఇతర దేశాలపై విధిస్తున్న పన్నులను సమర్థించుకొన్నారు. 'ప్రస్తుతం మేము రెసిప్రోకల్ నేషన్ అంటే ఎదుటి దేశం ఎలా స్పందిస్తే.. అలానే ప్రతిస్పందించే దేశం..అన అన్నారు. భారత్ లేదా మరే దేశమైనా సరే.. మాపై తక్కువ పన్నులు విధిస్తే.. మేము కూడా అలానే టారిఫ్‌లు వేస్తాము. భారత్ మాపై ఎంత శాతం పన్ను విధిస్తే..



మేమూ అంతే ఛార్జి చేస్తాము. వారి సుంకాలు ఎంత ఎక్కువన్నది ఇక మా సమస్య కాదు. నా తొలివిడత పాలనలో అధిక టారిఫ్‌లపై చర్చించాము. కానీ, ఎలాంటి రాయితీలు పొందలేకపోయాం. అందుకే మేము తెలికైన మార్గాన్ని ఎంచుకొన్నాం. వారెంత విధిస్తే.. మేము అంతే ఛార్జి చేస్తాం. అమెరికా ప్రజల కోసం ఇదే సరైన చర్య అని అన్నారు. మాకు ఐరోపా అత్యంత సమస్యాత్మకం. ఎవరూ కనీవినీ ఎరుగని స్థాయిలో మాపై పన్నులు విధిస్తున్నారు. వారు చాలా విషయాల్లో అడ్వాంటేజ్ తీసుకొంటున్నారు. ఆ చర్యలతో మేము ఏమాత్రం సంతృప్తిగా లేము. ఇక చైనా విషయం మరింత భయంకరం. నేను అధికారంలోకి రాక ముందు కనీసం 10శాతం కూడా పన్ను విధించేవారు కాదు. నేను తొలిసారి పగ్గాలు చేపట్టినప్పుడు వారి నుంచి వందల బిలియన్ డాలర్లు పన్నుల రూపంలో వసూలు చేశాం. మేము సరిగ్గా ఎలా చేయాలో అలానే చేశాము' అని ట్రంప్ వివరించారు. మోదీ-ట్రంప్ పలు అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపారు.





# కులగణన పేరుతో కాంగ్రెస్ కుటిల రాజకీయాలు

**కెసిఆర్‌ను బహిష్కరించాలన్న వ్యాఖ్యలు దుర్మార్గం**

**రేవంత్ నిష్క్రమణకు సమయం దగ్గర పడిందన్న హరీష్**

**హైదరాబాద్:** కులగణన పేరుతో కాంగ్రెస్ నేతలు కుటిల రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కులగణన సర్వేలో పాల్గొనని వారిని సమాజం నుంచి బహిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను హరీశ్‌రావు తిప్పి కొట్టారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా విమర్శలు సంధించారు. 'కేసీఆర్‌కు సమాజంలో జీవించే హక్కు లేదని రేవంత్ అంటున్నారు. తెలంగాణను ఆవిష్కరించిన కేసీఆర్‌ను బహిష్కరిస్తారా? సమాజంలో జీవించే హక్కు ఎవరికి లేదో ప్రజలను అడుగుదామా? కొడంగల్ లేదా కొండారెడ్డిపల్లిలో అడుగుదామా? రాహుల్ గాంధీ మీద కోపాన్ని కేసీఆర్ మీద చూపిస్తే ఎట్లా? తెలంగాణ గతిని మార్చిన కేసీఆర్ స్థానం ప్రజల గుండెల్లో పదిలం. రేవంత్ ఇలాగే మాట్లాడితే సమాజంలో ఉండటానికి అర్హుడు కాదు. మా బహిష్కరణ కాదు.. రేవంత్ నిష్క్రమణకు సమయం వస్తోంది. బహిష్కరించాల్సి వస్తే ప్రజలను మోసం చేసిన సీఎంను చేయాలి. ముఖ్యమంత్రిగా ఎవ్వరూ గుర్తించడం లేదని ఉనికి చాటుకోవడానికి కేసీఆర్‌పై ప్రేలాపనలా? కేసీఆర్‌ను తిడితే ఒక్క రోజు హెడ్ లైన్స్‌లో ఉంటావేమో.. కానీ తెలంగాణ చరిత్ర గతిని మార్చిన కేసీఆర్ స్థానమే ప్రజల హృదయాల్లో పదిలం' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# వేలకోట్లు ఎగవేస్తున్న వారి నుంచి రికవరీ చేశారా



**రైతులు రుణాలు చెల్లించకుంటే తలుపులు ఎత్తుకెల్తారా**

**నాబార్డ్ సమావేశంలో బ్యాంకుల తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల**

**హైదరాబాద్:** తీసుకున్న రుణం చెల్లించలేదనే ఒకే ఒక్క కారణంగా సామాన్య రైతుల పట్ల బ్యాంకర్లు వ్యవహరిస్తున్న తీరు దారుణమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడకండ మండలం రైతు ఇంటిగేటు తీసుకెళ్లిన బ్యాంకర్ల తీరును మంత్రి తీవ్రంగా తప్పు పట్టారు. వేలకోట్లు ఎగవేసిన వారి నుంచి రికవరీ ఎలా చేస్తున్నారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం హైదారబాద్‌లో నాబార్డ్ స్టేట్ క్రెడిట్ సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు తుమ్మల నాగేశ్వరావు హాజరయ్యారు.

వేగుచుక్క

## టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం


**ముంబై:** టాటా గ్రూప్ సంస్థల చైర్మన్ నటరాజన్ చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం దక్కింది. బ్రిటీష్ ప్రభుత్వం ఆయనకు ప్రతిష్టాత్మక నైట్‌హుడ్ పురస్కారాన్ని ప్రకటించింది.బ్రిటన్, భారత్ మధ్య వ్యాపార సంబంధాల కోసం ఆయన చేసిన కృషిని గుర్తించాలని బ్రిటీష్ ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఆయనకు 'మోస్ట్ ఎక్సలెంట్ ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్' అవార్డును ప్రదానం చేయనుంది. ఈ మేరకు బ్రిటిష్ ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తున్నట్టు చంద్రశేఖర్ పేర్కొన్నారు. టెక్నాలజీ, హాస్పిటాలిటీ, ఉక్కు, రసాయనాలు, ఆటోమోటివ్ రంగాల్లో యూకేతో పటిష్టమైన, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగించడం టాటా గ్రూప్‌నకు గర్వకారణం. జాగ్వార్ ల్యాండ్ రోవర్, టెట్లీ లాంటి మా ఐకానిక్ బ్రిటీష్ బ్రాండ్లు మాకెంతో గర్వకారణమైనవి. యూకేలోని మా సంస్థల్లో 70, 000 మందికి పైగా ఉద్యోగులు ఉన్నార'ని చంద్రశేఖరన్ ట్వీట్ చేశారు. లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, వార్విక్ విశ్వవిద్యాలయం, స్వాన్సీ విశ్వవిద్యాలయంతో సహా బ్రిటన్‌లో ఉన్న గొప్ప సంస్థలతో తాము విద్యా భాగస్వామ్యాలను ఆస్వాదిస్తున్నామన్నారు. తనకు గౌరవనీయ అవార్డు ప్రకటించినందుకు బ్రిటిష్ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. చంద్రశేఖరన్ అక్టోబర్2017, జనవరిలో టాటా గ్రూప్ చైర్మన్‌గా నియమితులయ్యారు.

## బిజెపిలో ఇమడలేక పోతున్నా

**హైదరాబాద్:** బిజెపిలో ఇమడలేక పోతున్నానని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీకి రాజీనామా చేసేందుకు రెడీగా ఉన్నట్లు కూడా ప్రకటించారు. పార్టీలో వేధింపులు తట్టుకోలేక పోతున్నానని, అవసరం లేదని క్లారిటీ ఇస్తే ప్రాథమిక సభ్యత్వాన్నీ వదులు కునేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు. గోల్కొండ,గోషామహల్ జిల్లా బీజేపీ అధ్యక్ష పదవిని తాను సూచించిన బీసీ నాయకుడికి కాకుండా ఎంఐఎం లీడర్ల వెంట తిరిగే వ్యక్తికి ఇచ్చారంటూ మండిపడ్డారు.

'2014లో భారతీయ జనతా పార్టీలో నేను చేరినప్పటి నుంచి వేధింపులు భరిస్తున్నా.. ఇక నా వల్ల కావడం లేదు.. పార్టీకి నా అవసరం లేదు.. వెళ్లిపో అని అంటే ఇప్పటికిప్పుడే వెళ్లిపోవడానికి సిద్ధం.. గోల్కొండ జిల్లా అధ్యక్ష పదవి ఎస్సీ లేదా బీసీకి ఇవ్వాలని నేను సూచించాను.. కానీ, ఎంఐఎంతో సంబంధాలు కొనసాగించే వ్యక్తిని నియమించారు. ఇదేంటని పార్టీకి చెందిన కీలక నేతకు ఫోన్ చేసి అడిగితే ఆ విషయం తనకు తెలియదని సమాధానం చెప్పారు.. ఆ జవాబుతో నా వెనుక జరుగుతున్న కుట్ర కోణం బయట పడింది. నేను ఇప్పటి వరకు బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్‌లతోనే పోరాటం చేస్తూ వచ్చాను. కానీ, సొంత పార్టీలోనూ యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఎదుర్కోవడం దురదృష్టకరం.. జిల్లా అధ్యక్ష పదవి అనేది పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ సూచించిన వ్యక్తికి ఇవ్వడం ప్రతిచోటా జరుగుతుంది. కానీ, ఇక్కడ నా సూచన ఎందుకు పక్కన పెట్టాల్సి వచ్చింది. దీనిపై సంజాయిషీ ఇవ్వాలి. వెంటనే అధ్యక్షుడిని మార్చాలి. జీవితంలో నేను ధర్మ ప్రచారం, ధర్మ యుద్ధం నేర్చుకున్నా. ప్రస్తుతం పార్టీలో కొందరిలా బ్రోకరిజం నేను నేర్చుకోలేదు. వాళ్ల కారణంగా ఈ రోజు పార్టీ వెనుకబడింది. రాష్ట్రంలో ఎప్పుడో బీజేపీ ప్రభుత్వం రావాలి. కానీ ఇలాంటి రిటైరైన వ్యక్తులు ఉంటే బీజేపీ ఎప్పటికీ అధికారంలోకి రాదు' అంటూ వ్యాఖ్యానించారు. రాజాసింగ్ కామెంట్స్ బీజేపీలో హాట్ టాపిక్ గా మారాయి. బీజేపీ ఇటీవలే 19 జిల్లాలకు అధ్యక్షులను ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా మరో నాలుగు జిల్లాలకు ప్రెసిడెంట్లను ప్రకటించింది. గోల్కొండ గోషామహల్ జిల్లా అధ్యక్షుడిగా ఉమా మహేంద్ర, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా సీ గోదావరి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా ఊటుకూరు అశోక్ గౌడ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా వల్లభ వెంకటేశ్వర్లు పేర్లను కేటాయించింది. గోల్కొండ జిల్లా అధ్యక్షుడిగా ఉమామహేంద్రను నియమించడంపై రాజాసింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అధ్యక్షుడిని మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.

## రైతులకు కేంద్రం శుభవార్త



న్యూఢిల్లీ: రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 19వ విడత పీఎం కిసాన్ నిధుల విడుదల తేదీని ఖరారు చేసింది. ఫిబ్రవరి 24వ తేదీన రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నిధులు జమ చేస్తామని వెల్లడించింది. ఫిబ్రవరి 24వ తేదీన ప్రధాని మోడీ బీహార్‌లోని భాగల్పూర్‌లో పర్యటిస్తారని.. ఈ సందర్భంగా ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతిలో పీఎం కిసాన్ నిధులు విడుదల చేస్తారని కేంద్ర ప్రభుత్వ తెలిపింది. అలాగే.. బీహార్‌లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోడీ ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం భాగల్పూర్‌లో ఏర్పాటు చేసే సభలో పాల్గొని మోడీ ప్రసంగిస్తారు. పీఎం కిసాన్ నిధుల కోసం ఎదురు చూస్తోన్న రైతులకు ఇది ఒక శుభవార్త అనే చెప్పాలి. కాగా, దేశంలో చిన్న, సన్నకారు రైతులకు ఆర్థిక సహాయం చేయడం కోసం 2019లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రారంభించింది. ఈ స్కీమ్ కింద అర్హులైన ప్రతి రైతుకు రూ.2 వేల చొప్పున మొత్తం మూడు విడతల్లో ఏడాదికి రూ.6 ఆర్థిక సహాయం అందజేస్తోంది. ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతిలో రైతులకు ఖాతాల్లో కేంద్రం నిధులు జమ చేస్తోంది. ఇందులో భాగంగానే.. 2024, అక్టోబర్ 5న 18వ విడత పీఎం కిసాన్ నిధులను రైతుల అకౌంట్లో జమ చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 24న 19 విడత నిధులను రైతుల అకౌంట్లలో వేయనుంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

సంచలనం సృష్టించిన తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై దర్యాప్తు కొనసాగుతోంది. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రతిపక్ష నాయకులు, అధికారులు, సినీ ప్రముఖులు, వ్యాపారుల ఫోన్లు ట్యాపింగ్ చేశారనేది ప్రధాన ఆరోపణ. ఈ కేసులో పలువురు పోలీస్ అధికారులను సీఐడీ అరెస్ట్ చేసింది. అయితే, ఈ కేసులో ఆధారాలను మాయం చేశారని చెబుతున్నారు. ఇప్పటికే ఫోన్ల ట్యాపింగ్ కేసు విచారణ ఎన్నాళ్లు సాగుతుందని న్యాయస్థానం కూడా ప్రశ్నించింది. ఈ క్రమంలో రిమాండ్ ఖైదీగా చంచల్‌గూడ జైలులో ఉన్న దుగ్యాల ప్రణీత్‌రావు రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకుంది.

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుకు కోర్టులో ఊరట దక్కింది. నాంపల్లి కోర్టు ఆయనకు శుక్రవారం నాడు బెయిల్ మంజూరు చేసింది. ప్రణీత్‌రావు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై పలు దఫాలుగా విచారణ చేపట్టిన నాంపల్లి సెషన్స్ కోర్టు న్యాయమూర్తి..



ఎట్టకేలకు రెగ్యూలర్ బెయిల్ మంజూరు చేస్తూ తీర్పును వెలువరించారు. కాగా, సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు ఏ2గా ఉన్న విషయం తెలిసిందే. ఆయన ప్రస్తుతం రిమాండ్ ఖైదీగా చంచల్‌గూడ జైలులో ఉన్నారు.

రెగ్యులర్ బెయిల్ కోసం ఫిబ్రవరి 11న ఆయన తరఫున లాయర్ ఉమామహేశ్వరరావు 1వ అదనపు జిల్లా కోర్టులో వాదనలు పూర్తి చేశారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి విచారణకు హాజరుకాకపోవడంతో పీపీ వాదనల కోసం జడ్జి రమాకాంత్ విచారణను గురువారానికి వాయిదా వేశారు. గురువారం పీపీ వాదనలు అనంతరం తీర్పును రిజర్వ్ చేసిన న్యాయమూర్తి.. శుక్రవారం ఉదయం నిర్ణయం వెలువరించారు. ఇప్పటికే ఈ కేసులో నిందితులుగా ఉన్న స్పెషల్ ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ తిరుపతన్న, ప్రభాకర రావు, భుజంగ రావుకు ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా మధ్యంతర బెయిల్ మంజూరైంది.

ప్రణీత్‌రావు తరపు లాయర్ వాదనలు విని పిస్తూ.. భుజంగరావుకు బెయిల్ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. మధ్యంతర బెయిల్ గడువును హైకోర్టు సైతం పొడిగించదని, అనంతరం రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిందని వివరించారు. విచారణ పూర్తి కాలేదని పోలీస్ అధికారులు కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్నప్పటికీ పీపీ వాదనల్ని హైకోర్టు తిరస్కరించిందని వివరించారు. 90 రోజులు రిమాండ్ ఖైదీగా పూర్తిచేసుకున్న తర్వాత 167 సీర్పీసీ కింద ప్రణీత్‌రావు దాఖలు చేసిన మ్యాండేటరీ (తప్పనిసరిగా) బెయిల్‌ను 14వ అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు కొట్టివేసిందని తెలిపారు.. అలాగే, తిరుపతన్నకు సుప్రీంకోర్టు, రాధాకిషన్‌రావుకు హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చిందని, దాదాపు ఏడాదిగా చంచల్‌గూడా జైలులో రిమాండ్‌ఖైదీగా ఉన్న ప్రణీత్‌రావుకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయాలని కోరడంతో వాదనలను పరిగణనలోకి తీసుకుని రెగ్యులర్ బెయిల్ ఇచ్చింది.

## బ్రహ్మానందం ఇలా మాట్లాడారా..?



హాస్య బ్రహ్మగా గుర్తింపు తెచ్చుకున్న నటుడు బ్రహ్మానందం తాజాగా ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలో ఆయన ఓ సందర్భంలో రాజకీయ నాయకుల ప్రస్తావన తీసుకొచ్చారు. నాయకుడు ఎలా కుర్రాళ్లను రెచ్చగొట్టి తాను మాత్రం కూల్‌గా ఉంటాడో చెప్పుకొచ్చారు. చంద్రుడు తన వెన్నెల ఉపన్యాసాలతో సముద్రాని రెచ్చగొడతాడంటూ ఆయన అందమైన పోలికను ప్రస్తావించారు. అయితే బ్రహ్మానందం కేసీఆర్ ఫ్యామిలీని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు.

బ్రహ్మానందం.. ఈ పేరు వినగానే తెలుగు వారి ముఖాలు ఆనందంతో విచ్చుకుంటాయి. సినిమాల్లో కామెడీతో ఆయన ఎంత ఫేమస్ అయ్యారో.. ఇప్పుడు సినిమాలు తగ్గించిన తర్వాత కూడా ఈ మీమ్స్ గాడ్ సోషల్ మీడియా ద్వారా ప్రతి రోజూ తెలుగు వారిని నవ్విస్తూనే ఉన్నాడు. తెలుగు ప్రజల జీవితాల్లో విడదీయరాని అనుబంధం ఏర్పర్చుకున్న బ్రహ్మానందం తాజాగా ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజకీయ నాయకుల గురించి చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

'కేసీఆర్ ఫ్యామిలీ గురించి బ్రహ్మానందం మాటల్లో' అనే క్యాప్షన్‌తో 14 సెకన్ల నిడివి ఉన్న ఓ వీడియోను ఖట్టర్ కాంగ్రెస్ అనే ఎక్స్ పేజీలో ఫిబ్రవరి 14న పోస్టు చేశారు. 'రాజకీయ నాయకుడు వచ్చేసి ఉపన్యాసం ఇచ్చేస్తే మనోళ్లందరూ వెళ్లిపోయి.. కుర్రాళ్లందరూ తగలబెట్టేసి.. అది చేసి ఇది చేసి.. కిరసనాయిలు పోసేసి.. వాళ్లను అలా రెచ్చగొడతాడు. వాడు మాత్రం వాడి పొజిషన్, వాడి చుట్టూ మంత్రుల పొజిషన్‌తో హ్యాపీగా ఉంటాడు' అంటూ బ్రహ్మానందం మాట్లాడటాన్ని ఈ వీడియోలో చూడొచ్చు. దీనిపైన ప్లే అవుతున్న వీడియోలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని కాల్చుకున్న శ్రీకాంతా చారిని, కేసీఆర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను చూడొచ్చు.

కాపలా కుక్క అనే ఎక్స్ ఖాతా నుంచి కూడ 'మా దొంగ డ్రామడు మరియు అగ్గిపెట్టె హరిష్ ల గురించి బాగా చెప్పాడు..!' అనే క్యాప్షన్‌తో ఫిబ్రవరి 14న ఈ వీడియోను పోస్టు చేశారు.

బ్రహ్మానందం ఏ సందర్భంలో ఈ వ్యాఖ్యలు చేశారు.. ఎవరిని ఉద్దేశించి ఇలా మాట్లాడారు అనేది తెలుసుకోవడం కోసం సజగ్ టీమ్ ప్రయత్నించింది. దీని కోసం యూట్యూబ్‌లో బ్రహ్మానందం అని ఇంగ్లిష్‌లో సెర్చ్ చేయగా.. 'రా టాక్స్ విత్ వీకే' అనే ఛానెల్‌కు బ్రహ్మానందం ఇచ్చిన ఇంటర్వ్యూ కనిపించింది. 1 గంట 27 నిమిషాలకుపైగా ఉన్న ఈ ఇంటర్వ్యూలో చాలా అంశాల గురించి బ్రహ్మానందం మాట్లాడారు. బ్రహ్మానందాన్ని ఇంటర్వ్యూ చేసిన వంశీ.. తమ వ్యూయర్స్‌లో ఎక్కువ మంది 15 నుంచి 30 ఏళ్ల మధ్య వయస్కులు ఉన్నారని.. వారి కోసం ఏదైనా సలహా ఇవ్వాలని కోరతాడు. ఈ వీడియోలో 1 గంట 1 నిమిషం తర్వాత ఈ భాగాన్ని చూడొచ్చు. దానికి బ్రహ్మానందం బదులిస్తూ.. సలహాలు ఇవ్వడమనేది బేసిక్‌గా మానేయాలన్నా రు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ.. 15-30 ఏళ్ల మధ్య వాళ్లు వినడం లేదు.. వాళ్లు వేరే ఆలోచనలో ఉంటున్నారంటూ నీ అసమర్థతను నువ్వు పెంచి పోషించడం కంటే.. వాళ్లకు అర్థమయ్యేటట్టు చెప్పాలి. అప్పుడు వాళ్లు వినడమా వినకపోవడమా అనేది నీ సక్సెస్ రేట్‌ను బట్టి ఉంటుంది. చెప్పేది అందంగా చెప్పాలి అంటూ మాట్లాడారు.

ఈ క్రమంలోనే రాజకీయ నాయకుడి ప్రస్తావన తీసుకొచ్చిన బ్రహ్మానందం.. "చంద్రుడు తన వెన్నెల ఉపన్యాసాలతో సముద్ర తరంగాలను రెచ్చగొడతాడు. కానీ తను మాత్రం తన తారలను చుట్టూ పెట్టుకొని ఆనందంగా ఉంటాడు. రాజకీయ నాయకుడు ఒక ఉపన్యాసం ఇస్తే.. కుర్రాళ్లు రెచ్చిపోయి తగలబెట్టేసి అది చేసి ఇది చేసి.. కిరసనాయిలు పోసుకొని.. వాళ్లను అలా రెచ్చగొడతాడు. వాడు మాత్రం మంత్రులతో హ్యాపీగా ఉంటాడు" అని మాట్లాడారు.

దీనికి ఇంటర్వ్యూ చేసిన వ్యక్తి అబ్బా అంటే.. 'అబ్బా ఆహ్.. అన్నావ్ కదా.. ఈ రెండు ఎక్స్‌ప్రెషన్లను వాళ్ల నుంచి ఎక్స్‌పెక్ట్ చేయొచ్చు. వాళ్లను మనం ఎడ్యుకేట్ చేయగలిగితే కొందరైనా వినేటట్టు చేయొచ్చు. వాళ్లు వినేటట్టు, కన్విన్స్ అయ్యేట్టు చెప్పలేకపోవడం మన అసమర్థత కానీ.. వాళ్లు వినడం లేదని వాళ్ల మీద తోయడం అనేది మన చేతగానితనం 'అని బ్రహ్మానందం వ్యాఖ్యానించారు. ఇదంతా వదిలేసి కేవలం రాజకీయ నాయకుడు ఉపన్యాసం ఇస్తే.. కుర్రాళ్లు రెచ్చిపోయి.. అనే పార్ట్‌ను మాత్రమే కట్ చేసి కేసీఆర్‌ను ఆయన ఫ్యామిలీని టార్గెట్ చేసేలా పోస్టు చేస్తున్నారు.

దీంతో బీఆర్ఎస్ శ్రేణులు కూడా అప్రమత్తమై.. గతంలో కేసీఆర్ గురించి బ్రహ్మానందం పాజిటివ్‌గా, గొప్పగా మాట్లాడిన వీడియోలను పోస్టు చేస్తూ కౌంటర్లు ఇస్తున్నారు.

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో కనిపించవు!

హైదరాబాద్‌లో ఫ్లైఓవర్లు, కొత్త నిర్మాణాల పుణ్యమా అని కొన్ని జంక్షన్లు గుర్తుపట్టలేనంతగా మారిపోతున్నాయి. పదేళ్ల కిందట ఎల్బీనగర్ వచ్చినవారు.. ఇప్పుడు చూస్తే గుర్తుపట్టలేరు. ఇక, నగరానికి తలమానికంగా ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ రూపురేఖలు కూడా మారిపోతున్నాయి. ఆధునికీకరణ పనుల్లో భాగంగా ఐకానిక్ భవనాన్ని కూల్చివేశారు. దీంతో ఇది గతించిన చరిత్రగా మిగిలిపోయింది. ఈ భవనం 1951లో నిజాం శైలి ఉట్టిపడేలా నిర్మించింది. కోటను పోలి ఉండే ఈ భవనం ఇక చూడలేం.



సికింద్రాబాద్ అంటే గుర్తుకు వచ్చేది రైల్వే స్టేషన్ భవన నమూనా. నగరానికి తలమానికంగా ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ భవనాలను ఆధునికీకరణ పనుల్లో భాగంగా కూల్చివేశారు. దీంతో నాటి కళాసంస్కృతికి చిహ్నంగా నిలిచిన ఈ కట్టడం గత స్మృతిగా మిగిలింది. వందేళ్లకుపైగా చరిత్ర కలిసి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ పనుల కోసం పురాతన కట్టడాలను కూల్చి వేస్తున్నారు. 1874లో అప్పటి నిజాం పాలకుడు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను నిర్మించారు. ఇది 1916 వరకు నిజాం గ్యారెంటెడ్ స్టేట్ రైల్వే (ఎన్‌జీఎస్ఆర్)కు ప్రధాన కేంద్రంగా ఉండేది. కానీ, స్వాతంత్ర్యం అనంతరం 1951లో ఎన్జీఎస్ఆర్‌ను జాతీయం చేయడంతో భారతీయ రైల్వేలో సికింద్రాబాద్ స్టేషన్ భాగమైంది. దీంతో 1952లో ఈ రైల్వే స్టేషన్ ప్రధాన భవనాన్ని ప్రభుత్వం నిర్మించింది.

నిజాం ఆర్కిటెక్చర్‌కు అనుగుణంగా కోటను పోలి ఉండేలా పోర్టుకు డిజైన్ చేశారు. అభివృద్ధిలో భాగంగా దీనిని కూల్చివేసి.. ఆధునిక హంగులతో కొత్త భవనం నిర్మించనున్నారు. శరవేగంగా పనులు జరుగుతున్న నేపథ్యంలో వీలైనంత త్వరగా కొత్త భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. రైళ్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా దశలవారీగా రైల్వే స్టేషన్ ఆధునీకరణ ప్రాజెక్టును ప్రారంభించారు. దాదాపు రూ.700 కోట్ల అంచనాతో రాబోయే 40 ఏళ్ల వరకు ప్రయాణికుల అవసరాలకు సరిపడేలా మౌలిక వసతులతో విమానాశ్రయం తరహాలో రైల్వే స్టేషన్ అభివృద్ధి చేస్తున్నారు.

ఆధునిక సౌకర్యాలు, టెక్నాలజీతో ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందజేడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఇందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించి.. ఉత్తరం, దక్షిణం వైపున జి౦3 ఐకానిక్ స్టేషన్ భవనాలను నిర్మిస్తున్నారు. రిటైల్ దుకాణాలు, రెస్టారెంట్లు, ఎంటర్‌టెయిన్‌మెంట్ వంటివి ఉంటాయి. స్టేషన్‌కు ఇరువైలా రెండు ట్రావెలేటర్లు, రెండు నడక మార్గాలు, స్టేషన్‌లోపలికి ప్రయాణికులు వచ్చేందుకు 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు, విశాలమైన రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఒక స్కైవేను నిర్మిస్తున్నారు. సికింద్రాబాద్ ఈస్ట్ మెట్రో స్టేషన్‌ను స్కైవేతో అనుసంధానం చేయనున్నారు.

## హైదరాబాద్‌వాసులకు తాగునీటి సరఫరా బంద్..

హైదరాబాద్ నగరవాసులకు వాటర్ అలర్ట్. సోమవారం (ఫిబ్రవరి 17న) రోజున హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని.. జలమండలి ప్రకటించింది. సోమవారం ఉదయం ఆరు గంటల నుంచి 24 గంటల పాటు తాగు నీటి సరఫరాకు అంతరాయం కలుగనుందని ప్రకటించారు. మళ్లీ ఫిబ్రవరి 18న తిరిగి నీటి సరఫరాను పునరుద్ధరించనున్నట్టు అధికారులు స్పష్టం చేశారు. కాగా.. ప్రభావిత ప్రాంత ప్రజలు ముందుగానే ప్రత్యామ్నయాలు చూసుకోవాలని సూచించారు.

హైదరాబాద్ నగరవాసులకు బిగ్ అలర్ట్. నగరంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుందంటూ నగరవాసులకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు అలర్ట్ జారీ చేసింది. ప్రజలు ముందే తాగు నీటి కోసం ఏర్పాట్లు చేసుకోవాలని సూచించింది. నగరంలోని చాలా ప్రాంతాల్లో సోమవారం (ఫిబ్రవరి 17) రోజున ఉదయం నుంచి 24 గంటల పాటు తాగునీటి సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ప్రకటించింది. కొండపాక పంపింగ్ స్టేషన్‌లో కీలకమైన వాల్వ్‌లను మార్చేందుకు వీలుగా.. ఫిబ్రవరి 17న ఉదయం 6 గంటల నుంచి నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు హైదరాబాద్ జలమండలి శుక్రవారం (ఫిబ్రవరి 14న) ప్రకటనలో తెలిపింది.

కొండపాక పంపింగ్ స్టేషన్ వద్ద 3000 ఎంఎం డయా ఎమ్ఎస్ పంపింగ్ మెయిన్‌పై 900 ఎంఎం డయా బీఎఫ్, ఎన్ఆర్వీ వాల్వ్‌లను హైదరాబాద్ జలమండలి ఏర్పాటు చేస్తుంది. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు ప్రకటించింది.

తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడే ప్రాంతాలివే..

కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, మూసాపేట్, భరత్‌నగర్, బోరబండ, మోతీనగర్, సనత్‌నగర్, ఎస్సార్ నగర్, ఎర్రగడ్డ, వెంగళ్‌రావ్ నగర్, ఎల్లారెడ్డిగూడ, బంజారాహిల్స్, సోమాజిగూడ, ఫతేనగర్, భాగ్యనగర్, వివేకానందనగర్, ఎల్లమ్మబండ, గాయత్రినగర్, బాబానగర్, బాలాజీపేట, హస్మత్‌పేట్ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని అధికారులు ప్రకటించారు.

ఇక.. చింతల్, సుచిత్ర, జీడిమెట్ల, షాపూర్‌నగర్, గాజులరామారం, సూరారం, ఆదర్శనగర్, భగత్‌సింగ్ నగర్, జగద్గిరిగుట్ట, అల్వాల్, ఫాదర్ బాలయ్యనగర్, వెంకటాపురం, మచ్చబొల్లారం, డిఫెన్స్ కాలనీ, వాజ్‌పైనగర్, యాప్రాల్, చాణిక్యపురి, గౌతంనగర్, సాయినాథపురంలోనూ నీటి సరఫరా 24 గంటల పాటు నిలిచిపోనున్నట్టు తెలిపారు.

చర్లపల్లి, సాయిబాబానగర్, రాధిక, కొండాపూర్, డోయన్స్, మాదాపూర్‌లో కొంత భాగం, హఫీజ్‌పేట, మియాపూర్, కొంపల్లి, గుండ్లపోచంపల్లి, తూముకుంట, జవహర్‌నగర్, దమ్మాయిగూడ, నాగారం, నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతినగర్, గండిమైసమ్మ, తెల్లాపూర్, బోల్లారం, ఎంఈఎస్, త్రిశూల్ లైన్స్, గన్‌రాక్, హాకిమ్‌పేట్ ఎయిర్ ఫోర్స్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, బీబీనగర్.. ప్రాంతాల్లో కూడా తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని పేర్కొన్నారు. నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడే సమయంలో తాగునీటి కోసం ముందుగానే ఆయా ప్రాంతాల ప్రజలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని హైదరాబాద్ జలమండలి సూచించింది. ఫిబ్రవరి 18 మంగళవారం ఉదయం 6 గంటలకు తాగునీటి సరఫరా తిరిగి పునరుద్ధరించనున్నట్టు జలమండలి అధికారులు స్పష్టం చేశారు.

## 4 రోజులుగా ఇంటి ముందే తండ్రి మృతదేహం

ప్రస్తుతం అవి డబ్బు సంబంధాలుగా మారిపోయాయి. డబ్బే ప్రధానం అనుకంటూ కన్నవాళ్లను కూడా ఇంటి నుంచి గెంటేస్తున్నారు. పిల్లలే ప్రపంచంగా బతికి.. ఎన్నో కష్టాలను ఓర్చుకుని వారిని ప్రయోజకులను చేస్తే పెద్దయ్యాక గుండెల మీద తన్ని వెళ్లిపోతున్నారు. ఆస్తుల కోసం కన్న తల్లిదండ్రులనే వదిలేస్తున్నారు. తాజాగా, తండ్రి చనిపోయిన నాలుగు రోజులైనా ఆస్తుల కోసం అంత్యక్రియులను నిర్వహించకుండా అన్నాచెల్లెళ్లు గొడవపడ్డారు. తండ్రి మృతదేహాన్ని అలా వదిలేయడం అందరి హృదయాల్ని కలచివేసింది. అత్యంత అమానవీయ ఈ ఘటన అమానవీయ ఘటన జనగామ జిల్లా కొడకండ్లలో చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏడునూతలకు చెందిన వెలికట్టే యాదగిరి (60)కి ఇద్దరు భార్యలు కాగా.. వీరికి ముగ్గురు పిల్లలు మొదటి భార్య రేణుకకు ఒక కొడుకు రమేశ్, రెండో భార్య పద్మకు కొడుకు, కూతురు ఉపేందర్, శోభ. యాదగిరికి మొత్తం 15 ఎకరాల భూమి ఉండగా.. ఇద్దరు కొడుకులకు ఐదెకరాల చొప్పున రిజిస్ట్రేషన్ చేశారు. మిగతా ఐదెకరాల్లో మూడు ఎకరాలు కుమార్తె శోభకు కట్నంగా ఇచ్చి వివాహం చేశారు. మిగి లిన రెండెకరాలు రెండో భార్య పద్మ పేరిట రాశారు. ఈ అయితే, రెండు సంవత్సరాల కిందట రెండో భార్య కొడుకు ఉపేందర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో అతడి పేరిట ఉన్న ఐదెకరాల పొలం అమ్మేసి.. ఆ డబ్బుతో హైదరాబాద్‌లో కూతురు శోభకు ఇల్లు కొనిపెట్టాడు. అప్పటి నుంచి యాదగిరి, రెండో భార్య పద్మ.. కుమార్తె దగ్గరే ఉంటున్నారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న యాదగిరి ఫిబ్రవరి 10న హైదరాబాద్‌లో మృతిచెందారు. అంత్యక్రి యల కోసం మృతదేహాన్ని స్వగ్రామం ఏడునూతలకు తీసుకెళ్లిన పద్మ, శోభలు.. పెద్ద భార్య కుమారుడు రమేశ్ ఇంటి వద్ద ఉంచారు. అయితే,. ఆస్తుల పంపకాల్లో తనకు అన్యాయం జరిగిందని.. తండ్రికి తాను కొరివి పెట్టాలంటే చిన్నమ్మ పేరిట ఉన్న రెండెకరాలు రాసివ్వా లని కుమారుడు పంచాయతీ పెట్టాడు. ఆ భూమిని ఇచ్చేది లేదని ఆమె పట్టుబట్టడంతో నాలుగు రోజులుగా ఇంటి ముందే మృతదేహం ఉండిపోయింది. పెద్దలు నచ్చచెప్పినా అన్నకు తన తల్లి పేరిట ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేసేది లేదని శోభ భీష్మించకు కూర్చుంది. దీంతో వివాదం తిరిగి మొదటికి వచ్చింది. ఈ విషయం తెలిసిన స్థానిక తహసీల్దార్ చంద్రమోహన్, కొడకండ్ల, పాలకుర్తి ఎస్సైలు రాజు, లింగారెడ్డి ఏడునూతలకు వెళ్తే బంధువులు వారిని అడ్డుకున్నారు. అక్కడ నుంచి అధికారులు వెళ్లిపోవాలని ధర్నాకు దిగారు. చివరకు ఈ విషయాన్ని జనగామ కలెక్టరుకు తహసీల్దార్ సమాచారం ఇవ్వడంతో ఆయన రంగంలోకి దిగారు. కలెక్టరు ఆదేశాల ప్రకారం ఇరు పక్షాలకు చెందిన పెద్దలతో పోలీసులు, అధికారులు చర్చించి.. సయోధ్య కుదిర్చారు. పద్మ పేరిట ఉన్న పొలంలో సగం 1.10 ఎకరాలను రమేశ్‌కు ఇవ్వడానికి ఒప్పించారు. దీంతో గురువారం రాత్రి 8 గంటలకు పంచాయతీ తేలింది. రమేశ్ పేరిట భూమిని రిజిస్ట్రేషన్ చేయడంతో తండ్రి మృతదేహానికి కర్మకాండలు నిర్వహించారు.

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

# రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించాలి.

**ఆర్టీఏ (నాన్ ఆఫీసియల్) సభ్యుల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్.**

**నూతనంగా నియమితులైన ఆర్టీఏ సభ్యులకు అభినందనలు.**

**ప్రజల రవాణా పరమైన సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని పిలుపు.**

**వేగుచుక్క న్యూస్, హైదారాబాద్, ఫిబ్రవరి 14:**



నూతనంగా నియమితులైన ఆర్టీఏ (నాన్ ఆఫీసియల్) సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలిపారు. కొత్తగా నియమైకమైన వారితో సచివాలయంలోని తన కార్యాలయంలో శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇప్పటి వరకు 24 మందికి ఆర్టీఏ సభ్యులుగా అధికారిక నియామక పత్రాలు వచ్చాయని, మిగిలిన వారికి కూడా త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వస్తాయని తెలిపారు. జిల్లాల్లో స్థానిక నాయకత్వం సలహా సూచనల మేరకు నేరుగా మీ వద్దకే నియామక పత్రాలు వచ్చాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కొత్తగా నియామకమైన సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని అభివృద్ధిని ప్రజల సౌకర్యార్థం రవాణా సేవల్లో వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రవాణా శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలు ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమాలు తదితర అంశాలను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ వివరించారు. రవాణా శాఖ విధులు, మోటారు వాహనాల చట్టం, రిజిస్ట్రేషన్, పన్ను వసూలు , లైసెన్స్, ఫిట్నెస్, తనిఖీలు, రోడ్ సేఫ్టీ, పొల్యూషన్ కంట్రోల్, మీ సేవా యాప్ (టి యాప్ ), ఆర్టీఏ ఎం వాలెట్, నవంబర్ 16 నుండి అమలు చేస్తున్న ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ, వెహికిల్ స్క్రాప్ పాలసీ, టీఎస్ నుండి టీజిగా మార్పు , ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్స్, వాహనాల ట్రాకింగ్ పరికరాలు, ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ , తెలంగాణ ఏర్పడిన తరువాత మొదటిసారి రవాణా శాఖకు లోగో ఏర్పాటు, రోడ్డు భద్రత రవాణా శాఖ మొదటి ప్రాధానత్య తదితర అంశాలను నాన్ అఫిసియో సభ్యులకు వివరించారు. గతంలో రోడ్ సేఫ్టీ వీక్ ఉండేదని, దానిని నెల రోజుల పాటు జాతీయ రోడ్డు భద్రత మాసొత్సవాలలో భాగంగా నెల రోజుల పాటు ప్రతి జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారి యూనిసెఫ్ సహకారంతో నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో గవర్నర్ చేతుల మీదుగా చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ప్రారంభించారు. రోడ్డు సేఫ్టీ మీద మీ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, రవాణా శాఖ అధికారి సభ్య కార్యదర్శి గా ఆర్టీఏ మెంబెర్స్ సభ్యులుగా ఉంటారని తెలిపారు. కొత్తగా ఎన్నికైన సబ్యులు నిత్యం ప్రజలతో మమేకమవుతూ రోడ్డు భద్రత లో భాగంగా ప్రయాణికుల ప్రయోజనం చేకూర్చడానికి ప్రమాదాలు తగ్గించడానికి రోడ్డు భద్రత చొరవలు ప్రజా రవాణా సేవలను మెరుగుపరచడం కోసం పని చేయాలన్నారు. రాజకీయాల్లో ఏదైనా బాధ్యత వచ్చినప్పుడు ప్రజలు జ్ఞాపకం ఉంచుకునేలా పని చేయాలని సూచించారు. రవాణా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ పార్క్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. 63 రవాణా శాఖ కార్యాలయాల్లో 31 కార్యాలయాలకు భవనాలు కట్టాల్సి ఉందని, 8 ప్రాంతాల్లో రవాణా శాఖ కార్యాలయాలకు స్థలాలు ఉన్నాయని ఇతర కార్యాలయాల్లో స్థలాల కోసం జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యులతో సమన్వయం చేసుకుంటూ ల్యాండ్ కేటాయించేలా చొరవ తీసుకోవాలని సూచించారు. సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని పెంచేలా పని చేయాలన్నారు. వారానికి రెండు స్కూల్ లలో ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన కల్పించాలని సూచించారు. రవాణా శాఖ అధికారులతో సత్సంబంధాలు కొనసాగించాలన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మొదట హాస్పిటల్ కి తీసుకెళ్లిన వారికి ఇచ్చే 5 వేల పారితోషికం వారికి అందేవిధంగా చొరవ తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, జెటిసి లు శివ లింగయ్య , చంద్రశేఖర్ గౌడ్, ఆర్టిఏ సభ్యులు పాల్గొన్నారు.

# అమర జవాన్‌లకు నివాలులు అర్పించిన వాకర్స్.



**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, ఫిబ్రవరి 14:**

పూల్వమా ఉగ్ర దాడిలో అమరులైన భారత జవాన్ లకు నగరంలోని వినాయక నగర్ లో గల తెలంగాణ అమర వీరుల పార్క్ లో శుక్రవారం వాకర్స్ రెండు నిముషాలు మౌనం పాటించి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ సిఆర్ పిఎఫ్ జవాన్ దత్తాద్రి, బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు పాల్ద జగన్ రెడ్డి, ఆయుష్ పురుషోత్తం, డాక్టర్ ప్రవీణ్, బాల్ రెడ్డి, చిన్న రెడ్డి, వెంకటేష్ గౌడ్, వాకర్స్ పాల్గొన్నారు.

# ఇంటర్ నేషనల్ కాన్ఫరెన్స్‌కు డాక్టర్ బి.ఆర్ నేత.

**వేగుచుక్క న్యూస్, హైదరాబాద్**



వేదికగా ఈ నెల 15 నుండి 16 వరకు జరుగనున్న ఇంటర్ నేషనల్ కాన్ఫరెన్స్ ఒన్ ఫిజికల్ ఎద్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ 2025 లో తెలంగాణ యునివర్సిటీ వ్యాయామ విద్యలో సహాయ ఆచార్యులు (సి) గా పనిచేస్తున్న డాక్టర్. బి. ఆర్. నేత చైర్ పర్సన్ గా కొనసాగుటకు అవకాశం లభించింది. ఇది వర్సిటీ వ్యాయామ విద్య విభాగానికి గర్వంగా ఉందని, ఈ అవకాశం కల్పించిన వైస్ ఛాన్సలర్ ప్రో. టి యాదగిరి రావు కు, రిజిస్ట్రార్ యాదగిరికీ . ఆర్. నేత కృతజ్ఞతలు తెలిపారు.

# నేరగాళ్ల హింసలు సహించం.

**బార్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ హెచ్చరిక.**

**న్యాయమూర్తి పై దాడికి నిరసన గా విధులు బహిష్కరణ.**

**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, ఫిబ్రవరి 14:**




నేరాలలో నేర నిరూపణ అయిన దోషులు న్యాయమూర్తుల పట్ల హింస ప్రవృత్తితో ప్రవర్తించడాన్ని సహించబోమని నిజామా బాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లె పూల జగన్ మోహన్ గౌడ్ హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లాకోర్టులో అదనపు జిల్లా న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తున్న హరిష పై ఒక కేసులో నేర నిర్ధారణ అయిన దోషి ఒక వస్తువుతో దాడికి పాల్పడడం ఆందోళనకరమని ఆయన అన్నారు. సదరు నేర ఘటనను నిరసిస్తూ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ పిలుపు మేరకు జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్ లో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. భవిష్యత్ లో ఇలాంటి నేరపూరిత ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళ న్యాయమూర్తి పై దాడి న్యాయవ్యవస్థ పై దాడిగా ఆయన అభివర్ణించారు. న్యాయమూర్తులకు అండగా న్యాయవాద సమాజం ఉంటుందని అన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు తమ పరిధిలో న్యాయం సమపాళ్ళలో అందే విదంగా శ్రమిస్తారని పేర్కొన్నారు. న్యాయస్థానాలలో నేర న్యాయ విచారణకు హాజరయ్యే నేర చరితగల ముద్దాయిల పట్ల కోర్టు భద్రత సిబ్బంది తగు జాగ్రతలతో వ్యవహరించాలని జగన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, నేరమయ ముద్దాయిల పట్ల ముందస్తుగా సమాచారం తీసుకుని కోర్టులోకి భద్రత సిబ్బంది అనుమతించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఎర్రం గణపతి, తుల గంగాధర్,గంగ ప్రసాద్,ఆశ నారాయణ, మద్దెపల్లి శంకర్ లు మాట్లాడుతు న్యాయమూర్తులు తమ విధినిర్వహణలో చట్ట ప్రకారమే వ్యవహరిస్తారని తెలిపారు.సమావేశంలో పాల్గొన్న న్యాయవాదుల ఏకాభిప్రాయం మేరకు శుక్రవారం కోర్టుల విధులకు హాజరుకాకుండా నిరసన వ్యక్తం చేశారు.సమావేశంలో బార్ ఉపాధ్యక్షుడు పెండెమ్ రాజు, కార్యదర్శి సురేష్ దొన్పల్, న్యాయవాదులు దీపక్ మానిక్ రాజు, బాగిర్తి సాయిరెడ్డి, సదానంద్ గౌడ్, రత్నాకర్ రెడ్డి, విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

**ఇంచార్జీ జిల్లాజడ్జికి వినతిపత్రం.**

జిల్లాకోర్టు ప్రాంగణంలోని రెండవ అంతస్తులోని ఒక కోర్టు గది వద్ద అపరిచిత వ్యక్తుల చర్యలు అపాయకరంగా ఉన్నాయని, న్యాయమూర్తిని లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న నిమ్మకాయలు,

పసుపు, కుంకుమ చల్లే చర్యలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని బార్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ ఇంచార్జి జిల్లాజడ్జి కనక దుర్గ కు వినతి పత్రం అందజేశారు.

# ఆర్టీసీ బస్సును ఢీ కొన్న లారీ.

**- 8 మందికి గాయాలు.**

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, ఫిబ్రవరి 14:**



ఆర్టీసీ బస్సును వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొనడంతో 8 మందికి గాయాలైన ఘటన కామారెడ్డి శివారులోని టేక్రియాల్ బైపాస్ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. నిజామాబాద్ డిపో%-%1కు చెందిన ఎక్స్ ప్రెస్ బస్సు కామారెడ్డికి 15 మంది ప్రయాణికులతో వస్తోంది. టేక్రియాల్ బ్రిడ్జి కింద రోడ్డు పనులు జరుగుతుండడంతో బైపాస్ బ్రిడ్జి పైనుంచి బస్సు వచ్చి వంతెన ఎండింగ్ వద్ద కామారెడ్డి వైపు యూటర్న్ తీసుకుంటుండగా నిజామాబాద్ నుంచి వస్తున్న లారీ బస్సును ఢీకొంది. ఈ ఘటనలో బస్సు మధ్య భాగం నుజ్జునుజ్జు కాగా డ్రైవర్ రాములుతో సహా 8 మందికి గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రులను జిల్లా ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో నాలుగేళ్ల బాలుడు అర్జున్, స్వప్న, విఠల్, దీప్తి, వీరవ్వ, విజయ, ఉమారాణి, డ్రైవర్ రాములు ఉన్నారు. ఇందులో ముగ్గురుకి తీవ్ర గాయాలయ్యాయి. దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రాజ్యాంగ ఆదర్శాలను బడ్జెట్ కేటాయింపుల్లో ఆవిష్కరించాలి.

**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, ఫిబ్రవరి 14:**






భారత రాజ్యాంగ ఆదర్శాలైన పేదరిక నిర్మూలన, ఆర్థిక సమానతలు రూపుమాపడం, నిరుద్యోగం నిర్మూలించడం, అక్షరాస్యత శాతాన్ని పెంచడం, సాంకేతిక నైపుణ్యాన్ని అభివృద్ధి చేసి సమ సమాజాన్ని స్థాపించడం కోసం బడ్జెట్లో కేటాయింపులు ఉండాలని తెలంగాణ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య. యం యాదగిరి పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ విశ్వవిద్యాలయంలో అప్లైడ్ ఎకనామిక్స్ విభాగాధిపతి డాక్టర్ ఏ. పున్నయ్య అధ్యక్షతన 2025-26 కేంద్ర బడ్జెట్ పై జరిగిన చర్చలో భారత ఆర్థిక వ్యవస్థ పై కేంద్ర బడ్జెట్ యొక్క ప్రభావం అనే అంశంపై రిజిస్ట్రార్ ప్రసంగించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థ అనేక అడ్డంకులను అధిరోహించుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని పేర్కొన్నారు.ప్రభుత్వాలు ఒకవైపు వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత నిస్తూనే, పారిశ్రామిక, సేవల రంగాలను వేగంగా అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నాయన్నారు. రెవెన్యూ రాబడి కంటే రెవెన్యూ వ్యయం అధికంగా ఉన్నదని దీనిని తగ్గించుకోవాలని సూచించారు. మూలధన వ్యయం ఏ దేశంలోనైతే అధికంగా ఉంటుందో ఆ దేశం ప్రగతి పథంలో ముందుకు దూసుకు పోతుందని పేర్కొన్నారు. ఖాయిలా పడిన పరిశ్రమల సమస్యలను డిజ్ ఇన్వెస్ట్మెంట్ ప్రక్రియ ద్వారానో, పబ్లిక్, ప్రైవేట్ పార్ట్నర్షిపుద్వారానో పరిష్కరించి దేశాభివృద్ధికి దారులు పడే నిర్ణయాలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో పన్నుల వ్యవస్థలో సంపూర్ణమైన సంస్కరణలు తీసుకురావాలన్నారు. అనేక మంది పన్ను చెల్లింపు దారులు తమ ఆదాయాలను చూపకపోవడం ద్వారా చట్టబద్ధంగా ప్రభుత్వానికి రావలసిన ఆదాయాలు ప్రభుత్వానికి దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానా చార్యులు, ఆచార్య సిహెచ్ ఆరతి, కామర్స్ డీన్, ఆచార్య రాంబాబు గోపిశెట్టి, మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి

ఆచార్య సిహెచ్ ఆంజనేయులు, అప్లై ఎకనామిక్స్ ఆచార్యులు కె రవీందర్ రెడ్డి, డాక్టర్ స్వప్న, డాక్టర్ సంపత్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఫ్యాకల్టీ మెంబర్స్ డాక్టర్ రామలింగం, డాక్టర్ నరసయ్య, వివిధ విభాగాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో కనిపించవు!



హైదరాబాద్‌లో ఫ్లైఓవర్లు, కొత్త నిర్మాణాల పుణ్యమా అని కొన్ని జంక్షన్లు గుర్తుపట్టలేనంతగా మారిపోతున్నాయి. పదేళ్ల కిందట ఎల్బీనగర్ వచ్చినవారు.. ఇప్పుడు చూస్తే గుర్తుపట్టలేరు. ఇక, నగరానికి తలమానికంగా ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ రూపురేఖలు కూడా మారిపోతున్నాయి. ఆధునికీకరణ పనుల్లో భాగంగా ఐకానిక్ భవనాన్ని కూల్చివేశారు. దీంతో ఇది గతించిన చరిత్రగా మిగిలిపోయింది. ఈ భవనం 1951లో నిజాం శైలి ఉట్టిపడేలా నిర్మించింది. కోటను పోలి ఉండే ఈ భవనం ఇక చూడలేం.

సికింద్రాబాద్ అంటే గుర్తుకు వచ్చేది రైల్వే స్టేషన్ భవన నమూనా. నగరానికి తలమానికంగా ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ భవనాలను ఆధునికీకరణ పనుల్లో భాగంగా కూల్చివేశారు. దీంతో నాటి కళాసంస్కృతికి చిహ్నంగా నిలిచిన ఈ కట్టడం గత స్మృతిగా మిగిలింది. వందేళ్లకుపైగా చరిత్ర కలిసి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ పనుల కోసం పురాతన కట్టడాలను కూల్చి వేస్తున్నారు. 1874లో అప్పటి నిజాం పాలకుడు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను నిర్మించారు. ఇది 1916 వరకు నిజాం గ్యారెంటెడ్ స్టేట్ రైల్వే (ఎన్‌జీఎస్ఆర్)కు ప్రధాన కేంద్రంగా ఉండేది. కానీ, స్వాతంత్ర్యం అనంతరం 1951లో ఎన్జీఎస్ఆర్‌ను జాతీయం చేయడంతో భారతీయ రైల్వేలో సికింద్రాబాద్ స్టేషన్ భాగమైంది. దీంతో 1952లో ఈ రైల్వే స్టేషన్ ప్రధాన భవనాన్ని ప్రభుత్వం నిర్మించింది.

నిజాం ఆర్కిటెక్చర్‌కు అనుగుణంగా కోటను పోలి ఉండేలా పోర్టుకు డిజైన్ చేశారు. అభివృద్ధిలో భాగంగా దీనిని కూల్చివేసి.. ఆధునిక హంగులతో కొత్త భవనం నిర్మించనున్నారు. శరవేగంగా పనులు జరుగుతున్న నేపథ్యంలో వీలైనంత త్వరగా కొత్త భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. రైళ్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా దశలవారీగా రైల్వే స్టేషన్ ఆధునీకరణ ప్రాజెక్టును ప్రారంభించారు. దాదాపు రూ.700 కోట్ల అంచనాతో రాబోయే 40 ఏళ్ల వరకు ప్రయాణికుల అవసరాలకు సరిపడేలా మౌలిక వసతులతో విమానాశ్రయం తరహాలో రైల్వే స్టేషన్ అభివృద్ధి చేస్తున్నారు.

ఆధునిక సౌకర్యాలు, టెక్నాలజీతో ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందజేడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఇందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించి.. ఉత్తరం, దక్షిణం వైపున జీ౦3 ఐకానిక్ స్టేషన్ భవనాలను నిర్మిస్తున్నారు. రిటైల్ దుకాణాలు, రెస్టారెంట్లు, ఎంటర్‌టెయిన్‌మెంట్ వంటివి ఉంటాయి. స్టేషన్‌కు ఇరువైలా రెండు ట్రావెలేటర్లు, రెండు నడక మార్గాలు, స్టేషన్‌లోపలికి ప్రయాణికులు వచ్చేందుకు 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు, విశాలమైన రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఒక స్కైవేను నిర్మిస్తున్నారు. సికింద్రాబాద్ ఈస్ట్ మెట్రో స్టేషన్‌ను స్కైవేతో అనుసంధానం చేయనున్నారు.

# రెంజల్‌లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్.

**బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ.**

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఫిబ్రవరి 14**



: నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలతో కూడిన శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న వసతులను తనిఖీ చేశారు. ర్యాంప్, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, నీటి వసతి ఇత్యాది సదుపాయాలను పరిశీలించారు. ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా సాఫీగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు వేర్వేరుగా పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా, లోటుపాట్లు లేకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు - మన బడి కింద ఇటీవలే నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ రెంజల్ బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూం లను పరిశీలించి సదుపాయాలను గమనించారు. బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యత, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. కాగా, పాఠశాలలో 418 మంది విద్యార్థినులు కొనసాగుతున్నారని, పాఠశాలకు కొత్త బియ్యం నిల్వలు కేటాయిం చినందున వండిన సమయంలో అన్నం కొంత మెత్తగా అవుతోందని పాఠశాల ప్రిన్సిపాల్ అర్షియా నజమ్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన కలెక్టర్ సివిల్ సప్లైస్ డీ.ఎం కు ఫోన్ చేసి పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లకు ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా పాత బియ్యం నిల్వలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. తాజా కూరగాయలు వినియోగి ంచా లని, ఈగలు, దోమల బెడద లేకుండా పాఠశాల సముదాయాన్ని,

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు

కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థినులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రావణ్ కుమార్, స్థానిక అధికారులు ఉన్నారు.

వేగుచుక్క





## మెగాస్టార్‌పై ట్రోలింగ్..
# మండిపడ్డ ఎస్ కే ఎన్

బ్రహ్మా ఆనందం ఈవెంట్‌లో చిరు మాట్లాడిన మాటల్ని ఖండించాలి.. మహిళా కమిషన్ జోక్యం చేసుకోవాలంటూ ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. కొంత మంది అమ్మాయిలు కనిపిస్తే కడుపు చేయాలని అంటే మాత్రం నోరు మూసుకుని ఉన్నారు.. తాతగా.. మనవడు కావాలని కోరుకోవడం తప్పేమీ కాదుగా.. కొడుక్కి కొడుకు పుట్టాలని, తమ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఎవరైనా కోరుకుంటారు కదా? అని అనుకోవడం లేదు.

చిరంజీవి ఇంట్లో అందరూ మనవరాళ్లే.. మనవడు లేడు. పెద్ద కూతురు సుష్మిత, చిన్న కూతురు శ్రీజ, రామ్ చరణ్‌కి కూడా కూతుళ్లే పుట్టారు. ఇలా ఇళ్లంతా మనవరాళ్లతోనే నిండిపోయింది.. ఒక్క మనవడు కూడా లేడు అని తాతగా ఆ కోరిక కోరుకోవడం తప్పేమీ కాదు. కానీ చిరంజీవి ఏదో పెద్ద తప్పు చేసినట్టుగా.. కొంత మంది కావాలనే ట్రోలింగ్ చేస్తూ టార్గెట్ చేస్తున్నారు. అయితే పిల్లలు పుట్టడం, ఎవరు పుడతారు అనేది మన చేతుల్లో ఉండదు అన్న సంగతి తెలిసిందే.

మెగాస్టార్ చిరంజీవి తన చెల్లెళ్లకు వందల కోట్ల ఆస్తిని ఇచ్చిన సంగతిని మెగా ఫ్యాన్స్ గుర్తుకు చేస్తున్నారు. ఇంట్లో ఆడవాళ్లకి ఆయన ఇచ్చే గౌరవం, స్థానం అదీ.. ఓ తాతగా మనవడ్ని కోరుకోవడం తప్పేం ఉందని మెగా ఫ్యాన్స్ ట్రోలర్లకు కౌంటర్లు ఇస్తున్నారు. ఈ క్రమంలో ఎస్ కే ఎన్ స్పందించాడు. పెళ్లిళ్లు చేసి అత్తారింటికి సాగనంపిన చెల్లెళ్లకి సైతం తన స్వార్జిత ఆస్తులు పంచిన వ్యక్తిత్వం ఆయనది.. నిండైన ఫామిలీ మ్యాన్.. ఎవరినీ ఏమీ అనని మనిషి కదా.. ఊరికే అవాకులు చెవాకులు పేలటం, అనవసరంగా రాద్ధాంతం చేయటం తద్వారా ఒకరోజు శునకానందం పొందటం కొందరికి అలవాటు అంటూ కౌంటర్లు వేశాడు. ఇలా ఈవెంట్లకు బయటకు వచ్చినప్పుడు చిరంజీవి కాస్త జాగ్రత్తగా ఉండాలని, అన్ని రకాలుగా ఆలోచించి మాట్లాడాలని కూడా కొంత మంది సూచిస్తున్నారు. రాజకీయ అంశాలు, ఇలా పర్సనల్ విషయాలు మాట్లాడేప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలని మెగా ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# ప్రభాస్ ఫ్రీగా నటించేశాడా?



విష్ణు మంచు కన్నప్ప సినిమా కోసం ప్రభాస్ ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఫ్రీగా నటించేశాడట. పైగా కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ అయితే.. రెమ్యూనరేషన్ ఇచ్చేంత పెద్దవాడివి అయిపోయావా? అని విష్ణుని అడిగాడట. అలా ప్రభాస్, మోహన్ లాల్ వంటి వారు కన్నప్పకి ఫ్రీగానే పని చేశారని విష్ణు మంచు చెప్పుకొచ్చాడు. తాజాగా విష్ణు నేషనల్ మీడియాతో మాట్లాడిన ఈ విషయాలు సోషల్ మీడియాలో, మీడియాలో వైరల్ అవుతున్నాయి. స్నేహం కారణంగానే వారిద్దరూ ఫ్రీగా కన్నప్పలో నటించారని విష్ణు చెప్పుకొచ్చాడు.

విష్ణు ముందు నుంచీ ఈ కన్నప్ప మీద ఎంతో నమ్మకం పెట్టుకున్నాడు. మోహన్ బాబు ఈ ప్రాజెక్టుని ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాడో అందరికీ తెలిసిందే. వంద కోట్లతో ఈ మూవీ తీస్తానని మోహన్ బాబు చెప్పినప్పుడు అంతా నవ్వుకున్నారు. ఈ చిత్రంలో ఎవ్వరూ ఊహించని స్టార్స్ నటిస్తారంటే అంతా జోక్ అనుకున్నారు. కానీ మోహన్ బాబు చెప్పినట్టే.. అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్ లాల్ వంటి వారంతా ఈ చిత్రంలో నటించేశారు.

మోహన్ బాబుతో ఉన్న ఫ్రెండ్ షిప్ కారణంగా మోహన్ లాల్, ప్రభాస్‌లు ఈ కన్నప్పలోకి వచ్చారు. ఇక ఈ ఇద్దరూ కూడా ఒక్క రూపాయి తీసుకోకుండా ఫ్రీగా నటించేశారట. ఈ విషయాలన్నీ కూడా ఇప్పుడు మంచు విష్ణు చెప్పుకొచ్చాడు. ప్రభాస్ ఈ మూవీ కోసం ఏం తీసుకోలేదని, కథ చెప్పిన వెంటనే.. డేట్, టైం చెప్పమని.. వచ్చి షూటింగ్ చేస్తానని అన్నాడట. ఇక మోహన్ లాల్ వద్దకు వెళ్లినప్పుడు రెమ్యూనరేషన్ గురించి మేనేజర్‌తో మాట్లాడాలా? అని అడిగినప్పుడు.. అంత పెద్ద వాడివి అయ్యావా? అని మోహన్ లాల్ అన్నాడట. కన్నప్ప టీజర్, ఫస్ట్ లుక్ పోస్టర్లతో వచ్చిన నెగెటివిటీ మొత్తం శివా శివా శంకరా అనే ఒక్క పాటతో పోయింది. ఈ శివరాత్రికి శివా శివా శంకరా అనే పాటే మార్మోగిపోయేలా ఉంది. కన్నప్పపై ఇప్పుడు ఉన్న పాజిటివ్ బజ్ ఇలానే కొనసాగితే.. దే వన్ హయ్యెస్ట్ కలెక్షన్స్ నమోదయ్యే ఛాన్స్ ఉంది.

# వారంలో వంద కోట్లు కష్టమేనా?



తండేల్ మూవీకి ప్రస్తుతం కలెక్షన్స్ నెమ్మదించినట్టుగా కనిపిస్తోంది. వారం రోజుల్లోనే వంద కోట్లు వస్తాయని అంతా అనుకున్నారు. కానీ తండేల్ స్పీడ్ చూస్తుంటే వారంలో వంద కోట్లు వచ్చేలా లేవు. రెండో వీకెండ్ తరువాతే వంద కోట్ల మార్క్ పడేలా ఉంది. ఎనిమిది లేదా తొమ్మిదో రోజుకి ఆ ఫీట్ చేరుతుందేమో చూడాలి. ఇప్పటికి అంటే ఆరు రోజుల్లో తండేల్ చిత్రానికి 86 కోట్ల గ్రాస్ అయితే వచ్చిందని ప్రకటించారు. నాగ చైతన్య తండేల్ చిత్రానికి ఆరు రోజుల్లో 86 కోట్ల గ్రాస్ వచ్చింది. మామూలుగా అయితే అంతా కూడా వారం రోజుల్లోనే ఈ మూవీ వంద కోట్ల గ్రాస్‌ను రీచ్ అవుతుందని అనుకున్నారు. అసలు తండేల్ మూవీ నలభై కోట్ల షేర్ టార్గెట్‌తో బరిలోకి దిగిందని ట్రేడ్ వర్గాలు చెబుతుంటాయి. ఆ లెక్కన చూసుకుంటే ఈ 86 కోట్లతో అన్ని చోట్లా బ్రేక్ ఈవెన్ అయినట్టే. కానీ బన్నీ వాస్ గానీ, నాగ చైతన్య కానీ ఈ మూవీ టార్గెట్ వంద కోట్లు అన్నట్టుగా చెబుతూనే వచ్చారు. ఈ మూవీ స్పీడ్ చూసి అంతా కూడా వారంలోనే వంద కోట్లు దాటుతుందని అనుకున్నారు.

వీక్ డేస్‌లో మరీ దారుణంగా పడిపోకుండా ఓ మోస్తరుగా తండేల్ నడించింది. నాలుగు, ఐదు రోజుల్లో ఓ మోస్తరుగా కలెక్షన్స్ వచ్చాయి. ఆరు రోజుల్లో ఈ మూవీకి 86 కోట్ల గ్రాస్ వచ్చింది. మొత్తంగా చూసుకుంటే ఇది పర్లేదు అని చెప్పుకోవచ్చు. అసలు టైర్ 2లో ఈ రేంజ్ కలెక్షన్లు ఇంత ఫాస్ట్‌గా ఏ హీరోకి కూడా రాలేదు. నాని హాయ్ నాన్న, సరిపోదా శనివారం వసూళ్లు కూడా ఈ రేంజ్‌లో రాలేదని ఫ్యాన్స్ కామెంట్లు చేసుకుంటూ ఉన్న సంగతి తెలిసిందే.

కానీ తండేల్ మీదున్న హైప్, వచ్చిన టాక్ వల్ల వారంలోనే వంద కోట్ల పోస్టర్ పడుతుందని అంతా అనుకున్నారు. కానీ వసూళ్లలో తండేల్ కాస్త స్లో అయింది. ఏడో రోజు కూడా మరీ రికార్డ్ స్థాయిలో వసూళ్లు రావడం లేదని సమాచారం. ఇక రేపటి నుంచి కొత్త చిత్రాలు బరిలోకి దిగుతున్నాయి. వాటి పోటీకి తండేల్ నిలబడితే.. వంద కోట్ల పోస్టర్ ఈజీగానే పడే ఛాన్స్ ఉంటుంది.

ఏడు రోజుల్లో ఈ మూవీ దాదాపు 95 కోట్ల గ్రాస్ అయితే రాబట్టే ఛాన్స్ ఉంది. ఇక రెండో వీకెండ్ అయ్యే సరికి వంద నుంచి 120 కోట్ల గ్రాస్ పడే ఛాన్స్ తండేల్‌కి ఉంది. ఆ తరువాత కొత్త చిత్రాల ఊపు కనిపిస్తే తండేల్ హవా కాస్త తగ్గుతుంది. లేదంటే మళ్లీ తండేల్ ఊపందుకునే అవకాశమే ఎక్కువ.



# ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు సోషల్ మీడియాని మూసేస్తే..

అల్లు అర్జున్ సతీమణి స్నేహా రెడ్డి ప్రస్తుతం అల్లు ఫ్యామిలీ కోడలిగా బాధ్యతలు నిర్వహిస్తూ, మరోవైపు తన భర్త పిల్లలతో కలిసి హ్యాపీ ఫ్యామిలీ లైఫ్ ని లీడ్ చేస్తోంది. సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండే హీరోల భార్యామణులలో స్నేహా రెడ్డి ఒకరు. ఆమెకు ఇన్స్టాగ్రామ్ లో 9.3 మిలియన్ల ఫాలోవర్స్ ఉన్నారు. ఆమె తన పిల్లల అల్లరి వీడియోలు, బన్నీతో ఫోటోలని షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఆమె పోస్ట్ చేసిన ఓ స్టోరీ నెట్టింట వైరల్ గా మారింది.

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ భార్య స్నేహా రెడ్డి గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. సోషల్ మీడియాలో అల్లు వారి కోడలికి విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. అత్యధిక మంది ఫాలో అయ్యే స్టార్ హీరోల సతీమణులలో ఆమె ఒకరు. నెట్టింట ఆమెకు హీరోయిన్లతో సమానమైన క్రేజ్ ఉంది. ఇన్స్టాగ్రామ్ లో యాక్టీవ్ గా ఉండే స్నేహా రెడ్డి ఏ పోస్ట్ పెట్టినా కొన్ని నిమిషాల్లోనే వైరల్ అవుతూ ఉంటుంది. ఇప్పుడు లేటెస్టుగా ఆమె షేర్ చేసిన ఓ స్టోరీ నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది.

"సోషల్ మీడియా ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు ఒక దుకాణం మాదిరిగా మూసివేయబడితే ఎలా ఉంటుందో ఆలోచించండి. మనమందరం నిజ జీవితంలో ఒకరినొకరు కలుసుకోవచ్చు. మాట్లాడుకోవచ్చు. మన కుటుంబాలతో కలిసి ఉండొచ్చు, బయటికి వెళ్లొచ్చు, చదువుకోవచ్చు, కళలు, సంగీతం నేర్చుకోవచ్చు" అంటూ అల్లు స్నేహా రెడ్డి తన ఇన్స్టాగ్రామ్ స్టోరీలో ఓ పోస్ట్ పెట్టింది. మన జీవితాలపై సోషల్ మీడియా ప్రభావం ఎంతగా ఉందనేది ఆలోచించుకోమనే విధంగా ఉన్న ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.

డిజిటల్ యుగంలో 'సోషల్ మీడియా' అనేది మనలో భాగం అయిపోయింది. ఉదయం నిద్ర లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకూ అందరూ నిత్యం సోషల్ మీడియాతోనే గడుపుతున్నారు. ప్రతి ఒక్కరూ ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్, ట్విట్టర్ ఎక్స్, స్నాప్ చాట్ వంటి సోషల్ ప్లాట్ ఫామ్స్ వాడుతున్నారు. ఒకప్పుడు నేరుగా కలిసి మాట్లాడుకునేవారు, ఇప్పుడు మొబైల్ ఫోన్స్ లో చాటింగ్ ద్వారా పలకరించుకునే పరిస్థితి వచ్చింది. దీని కారణంగా మనుషుల మధ్య దూరం పెరుగుతోంది. మానవ సంబంధాలు దెబ్బ తింటున్నాయి. అందుకే స్నేహా రెడ్డి చెప్పినట్లుగా సాయంత్రం 6 గంటలకు సోషల్ మీడియాని క్లోజ్ చేస్తే, ఎలాంటి ఆలోచనలు లేకుండా హ్యాపీగా ఫ్యామిలీతో కలిసి గడపొచ్చని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఇటీవల కాలంలో అల్లు అర్జున్ మీద సోషల్ మీడియాలో నెగెటివిటీ పెరిగిపోయింది. ఏపీ ఎన్నికల తర్వాత మెగా అభిమానులు ఆయన్ను టార్గెట్ చేస్తూ, నిత్యం ఏదొక విషయంలో ట్రోల్ చేస్తూనే ఉన్నారు. దీనికి తోడు గతేడాది బన్నీ జీవితంలో ఊహించిన పరిణామాలు చోటు చేసుకున్నాయి. 'పుష్ప 2' బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచినా, ఆ సక్సెస్ ను మనస్ఫూర్తిగా సెలబ్రేట్ చేసుకోలేకపోయారు. సంధ్య థియేటర్లో తొక్కిసలాట జరగడం, ఒక మహిళ చనిపోవడం, బన్నీ మీద కేసు పెట్టి జైలుకు పంపించడం, బెయిల్ మీద బయటకు వచ్చిన తర్వాత ఈ వివాదం రాజకీయ రంగు పులుముకోవడం.. ఇలా ఎన్నో పరిణామాలు జరిగాయి. వీటి కారణంగా అల్లు అర్జున్ డైలీ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా నడుస్తూనే ఉన్నారు. ఈ విషయాల్లో కొందరు బన్నీకి మద్దతుగా నిలిస్తే, మరికొందరు ఎప్పటిలాగే విమర్శలు చేసారు. అయితే ఇవన్నీ ఆలోచించకుండా అల్లు అర్జున్ సినిమాలపైనే ఫోకస్ చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# 'తల' ఫస్ట్ టికెట్ కొంటున్న నాగార్జున..



అమ్మ రాజశేఖర్ దర్శకత్వం వహించిన లేటెస్ట్ మూవీ 'తల'. ఆయన తనయుడు అమ్మ రాగిన్ రాజ్ ఈ చిత్రంతో హీరోగా ఇంట్రడ్యూస్ అవుతున్నాడు. వాలెంటైన్స్ డే స్పెషల్ గా ఫిబ్రవరి 14న ఈ సినిమా థియేటర్లలో విడుదల కాబోతోంది. ఇప్పటికే చిత్ర యూనిట్ ప్రమోషనల్ కార్యక్రమాలతో సందడి చేస్తున్నారు. పలువురు స్టార్స్ ఈ మూవీకి తమవంతు సపోర్ట్ చేస్తున్నారు. ఇటీవల తమిళ హీరో విజయ్ సేతుపతి ట్రైలర్ రిలీజ్ చేసి తన బెస్ట్ విషెస్ అందజేశారు. ఇప్పుడు టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జున కూడా ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగం అవుతున్నారు. మరికొన్ని గంటల్లో 'తల' సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న తరుణంలో, బుక్ మై షోలో ఆన్ లైన్ బుకింగ్స్ ఓపెన్ చేశారు. అయితే టికెట్ బుకింగ్ ప్లాట్ ఫామ్ లో కింగ్ అక్కినేని నాగార్జున ఈరోజు సాయంత్రం 4 గంటలకు ఈ సినిమా మొదటి టికెట్ ను కొంటున్నారని మేకర్స్ తెలిపారు. స్పెషల్ మూమెంట్ కోసం వేచి చూడాలంటూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు.

నాగ్ హీరోగా నటించిన కొన్ని సినిమాలకు అమ్మ రాజశేఖర్ కొరియోగ్రాఫర్ గా వర్క్ చేశారు. అలానే నాగార్జున హోస్ట్ చేస్తున్న 'బిగ్ బాస్' తెలుగు సీజన్-4లో రాజశేఖర్ కంటెస్టెంట్ గా పాల్గొన్నారు. ఈ పరిచయంతోనే కింగ్ నాగ్ ఈ చిత్రానికి తనవంతు సపోర్ట్ చేస్తున్నారని తెలుస్తోంది.

ఇదిలా ఉంటే, హైదరాబాద్ లో 'తల' మూవీ ప్రీ-రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ రాజశేఖర్ ఉన్నట్టుండి స్పృహ తప్పి పడిపోయారు. దీంతో ఆయనకు ఏమైందో అని అక్కడున్న వారంతా ఖంగారు పడిపోయారు. టీం వెంటనే స్పందించి సహాయం చేయడంతో కొంత సేపటి తర్వాత ఆయన స్పృహలోకి వచ్చారు. కాసేపు రెస్ట్ తీసుకుని రిలీఫ్ అయ్యారు. అయితే ఈ సినిమా విషయంలో ఎక్కువగా స్ట్రెస్ తీసుకోవడం వల్లనే కళ్ళు తిరిగి పడిపోయారని అమ్మ రాజశేఖర్ భార్య చెప్పారు. గత కొన్ని రోజులుగా నిద్రాహారాలు మాని రెస్ట్ లేకుండా వర్క్ చేస్తున్నారని, హైబీపీ కూడా ఉండటంతో ఇలా జరిగిందని తెలిపారు. ఇక 'తల' మూవీ ప్రీ-రిలీజ్ ఫంక్షన్ లో అమ్మ రాజశేఖర్ భావోద్వేగానికి గురయ్యారు. స్టేజ్ మీద మాట్లాడుతూ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇది సాధారణ సినిమా కాదని, చాలా ఛాలెంజింగ్ తీసుకొని చేసానని అన్నారు. మూడు నాలుగు నెలలుగా చాలా స్ట్రెస్ లో ఉన్నానని.. అయినా ఇప్పుడు చాలా హ్యాపీగా ఉన్నానన్నారు. లైఫ్ లో ఎన్నో స్ట్రగుల్స్ చూశాను. అమ్మ రాజశేఖర్ కు ఏమైందని అనుకున్న వారందరికీ ఈ సినిమా సమాధానం చెబుతుంది. నన్ను సపోర్ట్ చేసిన తెలుగు ఆడియన్స్ కి థ్యాంక్స్. నా కొడుకు రాగిన్ రాజ్ ను కూడా సపోర్ట్ చేయండి.

# కోబలి సక్సెస్‌పై రవి ప్రకాష్



రవి ప్రకాష్, రాకీ సింగ్ తరుణ్ రోహిత్, శ్రీతేజ్, శ్యామల, యోగి ఖత్రి, శ్రీ పవన్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. రేవంత్ లేవాక దర్శకత్వం వహించిన ఈ సిరీస్ ఫిబ్రవరి మొదటి వారంలో హాట్ స్టార్‌లోకి వచ్చింది. క్యాస్టింగ్ లేకపోయినా స్ట్రాంగ్ కంటెంట్ ఉంటే ఓటీటీలో సినిమాలు గానీ, వెబ్ సిరీస్‌లు గానీ ఆడేస్తుంటాయి. జనాలు వాటిని ఎగబడి చూసేస్తుంటారు. ఈ క్రమంలో తాజాగా హాట్ స్టార్‌లో కోబలి అనే సిరీస్ వచ్చింది. 'నింబస్ ఫిలిమ్స్', 'యు1 ప్రొడక్షన్స్', 'టి.ఎస్.ఆర్ మూవీ మేకర్స్'లపై జ్యోతి మెగావత్ రాథోడ్, రాజశేఖర్ రెడ్డి కామిరెడ్డి, తిరుపతి శ్రీనివాసరావు సంయుక్తంగా ఈ 'కోబలి' సిరీస్‌ను నిర్మించారు. ఫ్యాక్షన్ బ్యాక్ డ్రాప్లో రూపొందిన ఈ సిరీస్లో రవి ప్రకాష్, రాకీ సింగ్, వెంకట్, తరుణ్ రోహిత్, శ్రీతేజ్, శ్యామల, యోగి ఖత్రి, శ్రీ పవన్ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఫిబ్రవరి 4 నుంచి హాట్ స్టార్‌లో టాప్‌లో ట్రెండ్ అవుతోంది. దీంతో సిరీస్ సక్సెస్ మీట్‌లో యూనిట్ సందడి చేసింది. ఈ క్రమంలో రవి ప్రకాష్ మాట్లాడుతూ.. తాను ఇండస్ట్రీకి వచ్చి 20 ఏళ్ళు అయ్యిందని అన్నాడు. కొత్తగా ఏదో ఒకటి చేయాలి అనే నమ్మకంతో 'కోబలి' మొదలుపెట్టానని తెలిపాడు. ఒక కాఫీ షాప్లో ఈ కథ విన్నానని, కథ అయితే బాగానే నచ్చింది కానీ ఇది ముందుకు వెళుంది అనే నమ్మకం అప్పుడు తనకు లేదని అన్నాడు. నిర్మాత జ్యోతి మాట్లాడుతూ.. మాకు సహకరించిన హాట్ స్టార్ వారికి, ఆదరించిన ప్రేక్షకులకి థాంక్స్ అని చెప్పింది. కోబలి మేం ఊహించిన దానికంటే పెద్ద ఎత్తున సక్సెస్ అయిందని మరో నిర్మాత రాజశేఖర్ రెడ్డి అన్నాడు. ఇంకో నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గతంలో 'తికమకతాండ' సినిమా తీశాను. ఇప్పుడు 'కోబలి' తో ప్రేక్షకుల ముందుకు వచ్చానని తెలిపాడు. ఈ కోబలి ఈ రేంజ్‌లో సక్సెస్ అవ్వడంతో త్వరలోనే సెకండ్ పార్ట్‌తో అందరి ముందుకు వస్తామని చెప్పుకొచ్చాడు. మొత్తానికి ఈ సక్సెస్ మీట్ ద్వారా కోబలి సిరీస్‌కు రెండో పార్ట్ ఉంటుం దని చెప్పి అంచనాలు పెంచేశాడు. మరి ఈ సారి ఇంకెలాంటి కథను చెబుతారో చూడాలి.

# చెప్పుడు మాటల వల్లే ఇలా..

"నేను రాజ్ 15 ఏళ్ల పాటు ఎలాంటి గొడవలు లేకుండా చాలా హ్యాపీగా ఉన్నాం. కానీ ఎప్పుడైతే మా జీవితాల్లోకి మస్తాన్ సాయి వచ్చాడో అప్పటి నుంచి ఇబ్బందులు మొదలయ్యాయి. ఒక పార్టీలో నా ప్రైవేట్ వీడియోని రికార్డ్ చేసి నన్ను మస్తాన్ బ్లాక్ మెయిల్ చేశాడు. తర్వాత ఆ వీడియోని రాజ్ తరుణ్‌కి పంపి మా మధ్య గొడవలు వచ్చేలా చేశాడు. ఆ వీడియోని ఎలాగైనా డిలీట్ చేయాలని మస్తాన్ సాయిని ఎంతో ప్రాధేయపడ్డా. కానీ నాలానే ఎంతోమంది అమ్మాయిల వీడియోలని మస్తాన్ సాయి రికార్డ్ చేశాడని తెలుసుకున్నా. అందుకే మస్తాన్ సాయి చేసే పనులు అందరికీ తెలియాలనే పోలీసులకి ఫిర్యాదు చేశా. నాపైన ఇప్పటికీ మూడు సార్లు మస్తాన్ సాయి హత్యాయత్నం చేశాడు. మస్తాన్‌తో ఇబ్బందుల గురించి రాజ్ తరుణ్‌కి మొదటి నుంచి చెప్తూనే ఉన్నాను." అంటూ లావణ్య ఆవేదన వ్యక్తం చేసింది.

ఇక మీపైన కూడా డ్రగ్స్ కేసు ఉంది కదా.. మీరు ఎప్పుడైనా డ్రగ్స్ తీసుకున్నారా అనే ప్రశ్నకి లావణ్య సమాధానం ఇచ్చింది. నేను రెండు సార్లు డ్రగ్స్ తీసుకున్నాను.. మస్తాన్ సాయితో పార్టీలో ఉన్నప్పుడు మాత్రమే డ్రగ్స్ తీసుకున్నాను.. అంటూ ఒప్పుకుంది లావణ్య. ఇక రాజ్ తరుణ్‌కి ఏం చెప్పాలనుకుంటున్నారని అడిగితే ఎమోషనల్ అయింది.

